# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 218. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.17.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## నా వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు: మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:శాఖా పరంగా తమ వద్దకు వచ్చే ఫైళ్లను క్లియర్ చేసేందుకు మినిస్టర్లు డబ్బు తీసుకుంటారని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు అధికార పార్టీలో హీటు పుట్టిస్తున్నాయి. ప్రస్తుతం ఆమె మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలోనూ విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే తాజాగా తాను చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ క్లారిటీ ఇచ్చారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో తాను మాట్లాడిన మాటలను వక్రీకరించడం సరి కాదని ఆక్షేపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు ప్రతి చిన్న పనికి కూడా డబ్బు తీసుకునే వారని అన్నారు. వాళ్లను ఉద్దేశించి మాట్లాడిన మాటలను పట్టుకుని తమ మంత్రులను అన్నట్లుగా సోషల్ మీడియాలో కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని కొండా సురేఖ ఫైర్ అయ్యారు.

## అహంకారానికి ఐడీ కార్డు కేటీఆర్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మాజీ మంత్రి కేటీఆర్ అహంకారానికి ఐడీ కార్డు దురహంకారానికి ఆధార్ కార్డు లాంటి వారని ఫిషర్మెన్ కార్పొరేషన్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అందాల పోటీల్లో పాల్గొంటున్న మహిళలు రామప్ప గుడి వద్ద తమ కాళ్లు తామే కడుక్కుంటున్న వీడియోలను ఆయన తప్పుగా ప్రచారం చేశారని విమర్శించారు. ఆ విషయంపై కేటీఆర్ ఎక్స్‌లో అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ స్థితి, గతి, మతి కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ మతి పోయిందా? ఆయన దగ్గర పని చేస్తున్న సిబ్బందికి మతిపోయిందా? అని ప్రశ్నించారు. ఈ క్రమంలో కేటీఆర్ ఎర్రగడ్డలో చికిత్స చేయించుకునేందుకు తగిన సాయం చేస్తామని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.

# ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్‌లైన్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వచ్చే మూడేండ్ల కాలానికి సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికల్ని సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో విద్యుత్‌శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ అలీ, టీజీ రెడ్కో ఎమ్‌డీ వీ అనీల తదితరులు పాల్గొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిబుల్ ఆర్) వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాల కోసం హెచ్ఎమ్‌డీఏతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్లను అప్‌గ్రేడ్ చేసుకోవాలనీ, లైన్ల ఆధునీకరణపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడ ఎలాంటి విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్లు బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అక్కడి హై టెన్షన్ లైన్లను కూడా తరలించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ఏర్పాట్లను ప్రయోగాత్మకంగా సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో చేపట్టాలని చెప్పారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనీ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎమ్‌సీ) పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుదుత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోకి నూతన పరిశ్రమలతో పాటు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) వంటివి పెద్ద సంఖ్యలో వస్తున్నందున పునరుత్పాదక ఇంధనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.




దానికోసం రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. గతేడాదితో పోలిస్తే ఇప్పుడు విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందనీ, అయినా నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాను చేయగలుగుతు న్నామని తెలిపారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ నమోదైందనీ, 2025-26లో 18,138 మెగావాట్లు, 2034-35 నాటికి 31,808 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదవుతుందనే అంచనా ఉన్నందున దానికి తగినట్టు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుదుత్పత్తి అవకాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని అమల్లోకి తేవాలనీ, దానికోసం విద్యుదుత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టులు, మెట్రోరైల్ విస్తరణ, రైల్వేలైన్లు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

# 'భూభారతి' దరఖాస్తులపై కసరత్తు

అమృత్ తెలంగాణ: భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం కింద స్వీకరించిన దరఖాస్తులపై కసరత్తు మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు ముందుగా కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రభుత్వం.. ఆయా మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించింది. వాటి పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ నెలాఖరులోగా పూర్తయ్యేలా ప్రణాళిక వేశారు. మొదటి దఫా కింద ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు మండలాల్లో అమలు చేశారు. రెండో దఫా కింద 28 జిల్లాల్లోని 28 మండలాల్లో విచారణ చేయబోతున్నారు.

మల్కాజిగిరి-మేడ్చల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన కీసర మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన లభించింది. ఈనెల 5 తేదీన ప్రారంభమైన ఈ సదస్సులు 13వ తేదీతో ముగిశాయి. ఇందులో రైతులు వివిధ సమస్యలపై మొత్తం 1,054 దరఖాస్తులు అందించారు. అత్యధికంగా మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి 709 దరఖాస్తులు రాగా, అత్యల్పంగా ఓఆర్సీ, 38-ఈ సమస్యలపై 3 దరఖాస్తులు వచ్చాయి. వీటికి సంబంధించి ఈ నెలాఖరులోగా విచారణ పూర్తయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

5-13వ తేదీ వరకు సదస్సులు

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద అధికారులు కీసర మండలాన్ని ఎంపిక చేశారు. ఈ నెల 5 నుంచి 13వ తేదీ వరకు తహసీల్దార్ అశోక్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సదస్సులను కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డితోపాటు అధికారులు పర్యవేక్షించారు. దాదాపు వెయ్యి మందికిపైగా రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందించారు. రైతులకు సహకారం అందించేందుకు ఆయా గ్రామాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రెవెన్యూ సిబ్బంది దగ్గర ఉండి దరఖాస్తులను నింపి ప్రత్యేక పోర్టల్లో నమోదు చేశారు. క్షేత్ర స్థాయిలో విచారణ చేసి జూన్ 1వ తేదీలోగా దరఖాస్తులు పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించారు.

క్షేత్రస్థాయి పరిశీలన

రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల్లో సర్వే నెంబర్లు మిస్ అయ్యాయని, భూ విస్తీర్ణం తక్కువగా వచ్చిందని, మ్యూటేషన్ అమలు కాలేదన్న తదితర సమస్యల పరిష్కారం కోసం డిప్యూటీ తహసీల్దార్, ఎంఆర్, సీనియర్ అసిస్టెంట్, వీఆర్ఎలతో కూడిన బృందాలను ఏర్పాటు చేశారు. వీరు గ్రామాలకు వెళ్లి దరఖాస్తుదారులు, అభ్యంతరాలు చెప్పిన వారిని పిలిపించి పరిశీలన ప్రారంభించారు. గ్రామాల్లో ప్రతి రోజూ సమగ్రమైన విచారణ చేపట్టి సమస్య పరిష్కారానికి నివేదికలు అధికారులకు అందజేస్తున్నారు. ఈ నెల చివరికి వరకు సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు కసరత్తులు చేస్తున్నారు. కలెక్టర్, ఆడిషనల్ కలెక్టర్, ఆర్డీఓ స్థాయిలో




మానిటరింట్ జరుగుతోంది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో..

మెదక్ జిల్లాలో చిలిపిచెడ్, సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలాలను పైలట్ ప్రాజెక్టులుగా తీసుకున్నారు. మెదక్ జిల్లాలోని చిలిపిచేడ్‌లో మొత్తం 6 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. అందులో 15 గ్రామాల్లో 864 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. ఇందులో 15 మంది రైతుల దరఖాస్తులు పరిష్కారమయ్యాయని తెలిపారు. ఆధార్ తప్పిదాలు, స్త్రీ, పురుష తప్పిదాల దరఖాస్తులు పరిష్కరించినట్టు చెప్పారు. శనివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తహసీల్దార్ సహదేవు తెలిపారు.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో మొత్తం 1395 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఎక్కువగా ఆన్‌లైన్‌లో భూమి చూపించడం లేదని, మిస్సింగ్ దరఖాస్తులు, డిజిటల్స్ సైన్ లేకపోవడం, ప్రధానంగా ప్రభుత్వ భూములు కబ్జా ఉన్నవారికి సర్టిఫికెట్ ఇవ్వాలని, ఓఆర్సి ఇంప్లిమెంటేషన్, పట్టా భూమి అసైన్ భూమిలో పడటం వంటి సమస్యలు ఉన్నాయి. ఈ నెల 19 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు అధికారులు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలాన్ని పైలెట్‌గా ఎంపిక చేసి 1027దరఖాస్తులు స్వీకరించినట్టు జిల్లా అధికారులు తెలిపారు.

అత్యధికంగా మిస్సింగ్ సర్వే నెంబర్లు

కీసర మండల పరిధిలోని 15 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి సదస్సులో మొత్తం 1,054 దరఖాస్తులు వచ్చాయి. ఎక్కువగా న్యూ పీపీబీ/మ్యుటేషన్/కోర్టు కేసులకు సంబంధించి 709 దరఖాస్తులు వచ్చాయి. ధరణిలో దరఖాస్తు చేసుకోగా.. భూ భారతిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 525 వచ్చాయి. పీపీబీఎస్ తప్పుగా నమోదు చేసినవి 22, తప్పుల సవరణ కోసం పొడిగించినవి 125, ప్రొహిబిషన్ లిస్టులో ఉన్నవి 103, సాదాబైనమాల కోసం మీ సేవాలో దరఖాస్తు చేసినవి 10, మీ సేవాలో దరఖాస్తు చేయనివి 6, ఓఆర్సీ 3, 38-ఈ సమస్యలపై 3 దరఖాస్తులు వచ్చాయి. ఇతర సమస్యలపై మరో 56 దరఖాస్తులు అందాయి.

# బావగారూ..బాగున్నారా..!

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అంటీముట్టనట్టుగా వ్యవహరించటం, ఆయన బీజేపీలో చేరతారనే ఊహాగానాల నేపథ్యంలో గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీశ్ నివాసానికి వెళ్లిన కేటీఆర్ పలు అంశాలపై దాదాపు రెండు గంటలపాటు ఆయనతో చర్చించారు. 'కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు బాధ్యతలు అప్పగిస్తే సహకరిస్తా.. అధినేత మాటను జవదాటను అంటూ హరీశ్ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ గులాబీ బాస్ కేసీఆర్‌తోనూ, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోనూ హరీశ్‌కు పొసగటం లేదనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనతో కేటీఆర్ భేటీ కావటం ప్రాధాన్యతను సంతరించు కుంది. కాగా అనారోగ్యంతో బాధపడుతున్న హరీశ్‌రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేం దుకు,



పరామర్శించేందుకే కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. వారిరువురూ తాజా రాజకీయ పరిణామాలు, రేవంత్ పరిపాలన, కాంగ్రెస్ హామీల అమలుపై చర్చించారని ఆయా వర్గాలు పేర్కొన్నాయి.

# మహిళలకు ఆర్థిక స్వావలంబన

మెదక్. అమృత్ తెలంగాణ: మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వ్యాపార రంగంలో రాణించేందుకు వీలుగా భారీ ప్రణాళికలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మహిళా సమాఖ్యలు వ్యాపారాలు చేసేందుకు జిల్లా కేంద్రాల్లో వాణిజ్య భవన సముదాయాల్ని సమకూర్చింది. ముందుగా మహిళా శక్తి పథకం కింద తొలిసారిగా మహిళా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయబోతుంది. పైలెట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి జిల్లాలో 5 పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే సంగారెడ్డిలో బంకు నిర్మాణం పూర్తయ్యింది. సీఎం రేవంత్‌రెడ్డి మరో అడుగుముందుకేసి రాష్ట్రంలో ఉన్న సంక్షేమ హాస్టల్స్‌తో పాటు గురుకులాలకు కూడా విద్యార్థులకు అవసరమైన నిత్యావసరాలు, కాస్మోటిక్స్‌ను సరఫరా చేసే అవకాశాన్ని మహిళా సంఘాలకు అప్పజెప్పాలని నిర్ణయించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు హాస్టళ్ళు, గురుకులాలకు అవసరమైన నిత్యావసర సరుకుల్ని స్వయం సహాయక మహిళా సంఘాలు సరఫరా చేసేందుకు వీలుగా సెర్ప్ ఉన్నతాధి కారులు ప్రణాళికలు రూపొంది స్తున్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల పనితీరు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. వ్యక్తిగత పొదుపు, రుణాల చెల్లింపు విషయంలో వందకు వంద శాతం సక్సెస్ సాధిస్తున్నాయన్న పేరుంది. బ్యాం కుల నుంచి తీసుకున్న రుణాల చెల్లింపుల్లో మహిళా సంఘాలే నెంబర్ వన్‌గా నిలుస్తున్నాయి. బ్యాంకు రుణాలు పొందిన మహిళలు ఇప్పటి వరకు చిరు వ్యాపారాలకే పరిమితమయ్యారు. ఎన్‌హెచ్‌జీ సభ్యులుగా ఉన్న మహిళలకు మరింత ఆర్థిక పరిపుష్టిని చేకూర్చేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కొన్ని నిర్ణయాలు చేసింది. మహిళా సంఘాలను పెద్ద పెద్ద వ్యాపారాల్లోనూ రాణించేందుకు వీలుగా రాష్ట్రంలో తొలిసారిగా సంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు, ఆందోల్, నారాయణఖేడ్ పట్టణాల్లో 5 మహిళా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయబోతుంది. తొలుత సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న పాత వెలుగు




కార్యాలయం ఆవరణలో 8 గుంటల స్థలాన్ని కేటాయించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పెట్రోల్ బంక్‌ను ఈ నెలాఖరులోగా ప్రారంభించేందుకు పనులు పూర్తి చేస్తున్నారు. మిగతా నాలుగు కేంద్రాల్లోనూ మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకుల కోసం స్థల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. పట్టణ కేంద్రాల్లో జన సమూహం ఉన్న.. పక్కన పెట్రోల్ బంకుల్లేని ఏరియాల్లో ప్రభుత్వ స్థలాల్ని సేకరిస్తున్నారు. పెట్రోల్ బంకుల వ్యాపారం, నిర్వహణ పెద్ద పెద్ద వ్యాపారులే చేశారు. కొంత కాలంగా జైళ్లు, పోలీస్ బెటాలియన్లు, జిల్లా కేంద్రం పోలీస్ విభాగం ఆధ్వర్యంలోనే పెట్రోల్ బంకుల నిర్వహణ చేస్తున్నాయి. ఇక నుంచి మహిళా పెట్రోల్ బంకులు కూడా రానున్నాయి. సంగారెడ్డిలో ఐఓసీఎల్‌తో 20 ఏండ్ల ఒప్పందం కుదుర్చుకున్నారు. బంక్ నిర్వహణ కోసం 15-20 మంది టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన యువతులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. బంకు పక్కనే వాణిజ్య భవన సముదాయాన్ని నిర్మించి మహిళా సమాఖ్యకు కేటాయించడం వల్ల తక్కువ అద్దెలతో మహిళలు వ్యాపారాలు చేసుకుంటారనేది ప్రభుత్వం ఆలోచన.

హాస్టళ్లు, గురుకులాలకు

నిత్యవసరాల సరఫరా బాధ్యత

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు 2000 వరకు ఉన్నాయి. వీటిల్లో 3 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఐదు సొసైటీల పరిధిలో 1000 గురుకులాలున్నాయి. వీటిల్లోనూ మూడు లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. సుమారు 6 లక్షల మంది విద్యార్థులకు అవసరమైన నిత్యావసరాలు, కాస్మోటిక్స్, ఇతర వస్తువుల్ని గుత్తేదార్లు సరఫరా చేస్తున్నారు. చాలా వరకు ముదిరిన కూరగాయలు, కుళ్లిన పండ్లు, నాణ్యతలేని పప్పులు, నూనెలు, గుడ్లు, చికెన్, మటన్ ఇతర వస్తువుల్ని సరఫరా చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. దాంతో రాష్ట్రంలో వందలాది గురుకులాలు, హాస్టళ్లల్లో నాసిరకం వస్తువుల వల్ల ఫుడ్ పాయిజన్‌కు గురై ఈ ఏడాది 500 మంది వరకు ఆస్పత్రి పాలయ్యారు. ఈ పరిస్థితుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన సరుకుల్ని అందించడంతో పాటు మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి బాధ్యతను మహిళా సంఘాలకు ఇవ్వనున్నట్టు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సెర్ప్ సీఈఓ నేతృత్వంలో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మహిళలకు అప్పజెప్పడం వల్ల స్థానికంగా తాజా కూరగాయలు, పండ్లు అందనున్నాయి.కాస్మోటిక్స్ కోసం ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అవసరమైన వస్తువుల్ని కొనుగోలు చేసుకునే వీలుంటదని ప్రభుత్వం భావిస్తుంది. అయితే విద్యార్థులకు కావాల్సిన ప్లేట్స్, గ్లాస్‌లు, బాక్సులు, టై, బెల్ట్స్, బకీట్లు, బూట్లు, స్పోర్ట్స్ డ్రెస్‌లకు మాత్రం రాష్ట్ర స్థాయిలో టెండర్లు పిలవనున్నారు.


త్వరలోనే పెట్రోల్ బంకు ప్రారంభం : జంగారెడ్డి, ఎపీడీ, డీఆర్‌డీఓ సంగారెడ్డి

సంగారెడ్డి బైపాస్ రోడ్డులో నిర్మించిన మహిళా పెట్రోల్ బంకును రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభం కానుంది. రూ.2 కోట్ల వ్యయంతో బంకు నిర్మాణం పూర్తయ్యింది. ఐఓసీఎల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నందున మంచి వ్యాపారం సాగనుంది. మిగతా చోట్ల కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

# వానాకాలం సాగుకు సన్నద్ధం కావాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వానాకాలం సాగుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వానాకాలం పంటల సాగుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల్లో టాస్క్‌ఫోర్స్ నిఘాను



కట్టుదిట్టం చేయాలన్నారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. 'ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు. ఎక్కడెక్కడ నిల్వలున్నాయి. ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే అంశాలపై అధికారులకు సమాచారం ఉంది. ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలి' అని సీఎం%ౌ% సీఎస్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వానాకాలంలో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు.

ఆందోళన వద్దు

ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందుగానే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని తెలిపారు. అందుకు అనుకూలంగా సరైన అదునులో పంటలు వేసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. విత్తన ప్యాకెట్లు తప్ప లూజ్ విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. విత్తన ప్యాకెట్లు కొన్న తర్వాత ఆ బిల్లును, ప్యాకెట్ కవర్లను పంట కాలం ముగిసే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు.

# కుంటలలో మంత్రుల పర్యటన ....

## భూభారతి చట్టం ద్వారా రైతులకు మేలు.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...



కుంటాలలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి



మంత్రులకు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుంటాల మే 16 అమృత్ తెలంగాణ కుంటాల మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సుకి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన లితెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు ఘన స్వాగతం పలికిన ముధో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి, భూ భారతి చట్టం ఒక చారిత్రాత్మకం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు మన రాష్ట్ర క్యాబినెట్ మంత్రులతొ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో చేయటం జరిగింది. ముఖ్యంగా BC కులగణన మరియు భూభారతి చట్టం ఇంకా ఎన్నో నిర్ణయాలు దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా మన రాష్ట్రంలో చేయడం జరిగింది. భూభారతి చట్టానికి వస్తే ముఖ్యమంత్రి రెవెన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారులి క్యాబినెట్ మంత్రులతో కలిసి ఎన్నో రోజులు దీనిపై చర్చించి నిపుణుల సలహాలు సూచనలు తీసుకుని ఈ చట్టాన్ని రూపొందించారు. అదేవిధంగా ఈ భూభారతి కొత్త చట్టం వలన వ్యవసాయ భూముల విషయంలో వ్యవసాయం చేసే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. రోజు తాసిల్దార్ కార్యాలయాలు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒకసారి దరఖాస్తు ఇస్తే దానిని అమలు చేసేందుకు రెవెన్యూ అధికారులకు హక్కులు కల్పించారు. ఏ అధికారి అయిన తప్పు చేస్తే ఆ విషయంలో కోర్టుకు వెళ్లకుండా పై అధికారి దగ్గర ఆ సమస్యను సరిదిద్దటానికి అవకాశం కల్పించారు. కొన్న తర్వాత పట్టా మ్యూటిషన్ కొరకు , వారసత్వ బదిలీల కోసం , ఇతర మార్పిడీల కోసం భూభారతి చట్టంలోనే అవకాశం కల్పించారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా ప్రత్యేక ట్రిబ్యునల్ ను కూడా ఏర్పాటు చేశారు. భూభారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని మా ముధోల్ నియోజకవర్గంలో కుంటాల మండల0 లో కానీ ఇతర మండలంలో కానీ కెనాల్ కోసం రోడ్ల కోసం రైతుల భూములు ప్రభుత్వం తీసుకొని కెనాల్ కట్టారు రోడ్లు వేశారు కానీ ఉదాహరణ కు ఒక రైతు 5 ఎకరాల పట్టేధర్ అ రైతుది ఒక ఎకరమే ప్రభుత్వం తీసుకున్నది కానీ రికార్డు లలో ఒక ఎకరం బదులు 5 ఎకరాలు రికార్డ్ లలో చూయించారు అరైతుకు రైతు బంధు రావటం లేదు అమ్ముదాం అన్న కుటుంబ సభ్యలకు పట్టా చేసి ఇవ్వాలన్న రిజెస్టేషన్ కార్యాలయం లో ప్రభుత్వ భూమి గ ఉ న్నందున రైతులు ఎంతో ఇబ్బందిలో ఉన్నారు. ప్రభుత్వ భూములలో ( లవని పట్టా గల భూములలో కొందరు, ST SC వారు మరియు ఇతర బిదాస్థులు చాలకాలం నుండి కబ్జా లో ఉండి పంటలు తీసుకుంటాన్నారు వారికీ లవని పట్టాలు ఇవ్వాలని కోరానైనాది. సదా బైనామా ల కింద SC ST మరియు బిదా రైతులు భూమి కొనటం జరిగింది. కబ్జా లో ఉన్నారు. అ సదా బైనామా ల ప్రకారం వారికీ పట్టాలు చేయాలనీ కోరానైనాది. బాసర పుణ్యక్షేత్రం లో SRSP అధీనం లో సుమారు 300 ఎకరాలు ఉన్నవి. ఇంతకు ముందు SRSP ప్రాజెక్ట్ కట్టినపుడు 1971 నుండి 1985 వరకు SRSP వారు రైతులకు నష్ట పరిహారం ఇచ్చి భూములు అధీనం చేసుకున్నారు. అ భూముల నుండి 20 ఎకరాల వరకు తీసుకొని అక్కడ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలనీ కోరానైనాది. దీని కొరకు కుబీర్ మండలం జామగాం లో కూడా ప్రభుత్వ భూమి 20 ఎకరాల వరకు కలదు ప్రభుత్వం వారికీ ఏది అనుకూలంగా భావిస్తే అక్కడ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరడమైనది . మన ముధోల్ నియోజకవర్గంలోని ఏడు తహసిల్దార్ కార్యాలయాల్లో మూడు భావనలు మాత్రమే మాత్రమే కొత్తగా ఉన్నవి అని మిగిలిన నాలుగు కూడా కొత్భావనలు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముధోని నియోజకవర్గం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బ్యాక్వర్డ్ అయినందున ఎస్సీ ఎస్టీ సోదరులు, BC లు మరియు మైనార్టీ లు జనాభా ఎక్కువ ఉన్నందున అదనంగా SR కోటా కింద ఇంకో 2000 ఇండ్లు మంజూరు చేయాలని మెమోరాండం ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




హాజరైన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు


# మంత్రి శ్రీధర్ బాబు పైన మాల సంఘం ఫైర్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సరస్వతి పుష్కరాల సందర్భంగా స్థానిక ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఆహ్వానించక పోవడానికి నిరసిస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ లో మాల సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ ఇన్చార్జి మంత్రి అయినా శ్రీధర్ బాబు యొక్క అహంకార పూరిత వైఖరిని మాల సమాజం మొత్తం వ్యతిరేకిస్తున్నారు ప్రభుత్వ ఉద్యోగి అయిన దేవాదాయ కమిషనర్ దేవదయ ఈఓ అందరూ కూడా అగ్రవర్ణ కులాలకు చెందిన వారైనందుననే ఎంపీ వంశీకృష్ణ దళితుడు అయినందువలన పుష్కరాలకు ఆహ్వానించ లేదని పేర్కొంటూ వారిని ప్రభుత్వ ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి కోరుతున్నాము అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రి అయినా శ్రీధర్ బాబు మంత్రివర్గం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేనియెడల ఇండ్లను ముట్టడించి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌర అధ్యక్షులు మేకల మల్లన్న అసోసియేషన్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర సంయుక్త కార్యదర్శి ముల్కలా రాజేశ్వర్ ముచ్చరఘు బోండ్ల రమేష్ సీనియర్ నాయకులు స్వామి సింగరి అశోక్ అయిత పొచ్చన్న అక్క పెల్లి లక్ష్మణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అదిలాబాద్ మాజీ ఎంపీపీ గంౘత్ రమేష్ కుమార్తె పెళ్లికి వచ్చి ఆశీస్సులు ఇస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన పలు వివాహాది శుభాకార్యాలకుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారివెంట మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, రహీమ్ ఖాన్, రఘువంశీ తదితరులు పాల్గొన్నారు

# మంత్రుల కాన్వాయ్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



కాన్వాయ్ ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులు




బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్కు తరలించిన దృశ్యం

నిర్మల్ జిల్లా కుంటాల మే 16 అమృత్ తెలంగాణ కుంటల లో మంత్రులు పొంగులేటి మరియు సీతక్క ను అడ్డుకున్న బిఆర్ఎస్ శ్రేణులు .. మాజీ జడ్పీ ఛైర్మన్ లోలం శ్యామ్ సుందర్, కిరణ్ కోమరెవర్ ఆధ్వర్యంలో మంత్రుల కాన్వాయి అడ్డుకున్నారు వారు మాట్లాడుతూ వరి కొనుగోళ్లలో గోల్మాల్ జరుగుతుందని రైతులకు రైతుబంధు వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తానన్న హామీలను నెరవేర్చాలని కోరారు ..ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు దశరత్ పెంటవార్ మండల పార్ట్ అధ్యక్షుడు పడకండి దత్తు, వంశీ, రజినీకాంత్, డా.శ్రీనివాస్, గిస్కుల పోశెట్టి, రమేష్, నకిడి లక్ష్మాన్,

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలమేరకు రెవెన్యు సిబ్బంది పర్యటించి ప్రభుత్వ భూమి సర్వే నెం.72 బట్టిసావర్గాం శివారం న్యూ హౌసింగ్ బోర్డు అనుకోని ఉన్నటువంటి భూమిలో అక్రమంగా సిమెంట్ పోల్స్ తో ఫెన్సింగ్ వేసారు అ








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలమేరకు రెవెన్యు సిబ్బంది పర్యటించి ప్రభుత్వ భూమి సర్వే నెం.72 బట్టిసావర్గాం శివారం న్యూ హౌసింగ్ బోర్డు అనుకోని ఉన్నటువంటి భూమిలో అక్రమంగా సిమెంట్ పోల్స్ తో ఫెన్సింగ్ వేసారు అన్న సమాచారనిమ్మిత్తము రెవిన్యూ సిబ్బంది వెళ్లి విచారణ చేయగా శ్రీ అజుముల్ ఖాద్రి S/o ఇబ్రహీం ఖాద్రి ఈ భూమి మాది పాస్ బుక్ ఉంది కావున మేమే ఫెన్సింగ్ వేసాము అని చెప్పారు. కార్యాలయ రికార్డ్స్ పరిశీలించగా అనగా ఖస్రా పహని 1954-55, తిన్నాల పహని 1955-58 మరియు 1961-62 పహని ని పరిశీలించగా ఈ భూమి సర్కారీ పరంబోక్ అని నమోదు అయి ఉన్నది మరియు ప్రభుత్వ రెవిన్యూ శాఖా అస్సైన్మెంట్ ఉత్తర్వులు 1406, తేది: 25.07.1958 మరియు POT Act, 1977 ఉల్లంగించుట వలన అప్పటి తహసిల్దార్, ఆదిలాబాద్ గారు నోటీసులు జారీచేసి సర్వే నెం.72 లో 5.00 ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోనబడినది, అందువలన సంబంధితులకు నోటీసులు జారీచేసి తగు సమయం ఇచ్చినకుడా వారు

ఆక్రమణ ఫెన్సింగ్ తొలగించలేదు కావున, రెవిన్యూ, పోలీస్ శాఖా ఆధ్వర్యంలో తేది: 14.05. 2025 నాడు అక్రమ ఫెన్సింగ్ తొలగించి సర్వే నెం.72 ప్రభుత్వ భూమి అని ఇందులో ప్రవేశించరాదని , ఎటువంటి ఆక్రమణలు చేయరాదని ఆక్రమణలు చేసినచో చట్టరిత్య శిక్షార్హులు అని బోర్డు పెట్టడం జరిగినదని తెలిపారు.

# జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్ నుండి శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, అంచనాల వివరాలను కలెక్టర్లతో సమీక్షించారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అధికంగా తూకం వేయకూడదని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు, ఇంకను కొనుగోలు చేయాల్సిన అంచనాలు వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని, ట్యాబ్‌ల ద్వారా రోజువారీగా కొనుగోలు వివరాలు నమోదు చేయాలని సూచించారు. రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని,

తేమ పేరుతో రైతులనుండి అధికంగా ధాన్యం సేకరిస్తే సంబంధిత కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 60 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో, ఇంచార్జీ డి ఎస్ ఓ కోమల్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. అంబేడ్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు. నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు, ఇతర అంశాల పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, వరి ధాన్య సేకరణ కేంద్రాలు లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదని, వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు వరి ధాన్యము తడవకుండా జాగ్రత్త పడాలన్నారు. సంభందిత సంస్థ అధికారులు వరి ధాన్య సేకరణ కేంద్రాలను సందర్శించి అక్కడ సరిపడ సౌకర్యాలు ఉన్నాయో లేదో నిర్ధారించాలని అన్నారు. జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ ద్వారా సరిపడ గన్ని సంచులు వరి ధాన్య సేకరణ కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని, వ్యతిరేక వార్తలు ప్రచురితం కాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం తరిలించే సమయములో అన్ని వైపుల నుండి కప్పి తరలించలని, కాంట్రాక్టర్లు వరి ధాన్యం ఎప్పటికీ అప్పుడు తరలించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి (2024–25) సంవత్సరానికి గాను 467 మెట్రిక్ టన్నుల వరి పంట వస్తుందని అంచనా వేయడం జరిగిందని, రైతులకు మద్దతు ధర గ్రేడ్ –ఏ రకానికి రూపాయలు 2320/–, సాధారణ రకానికి రూపాయలు 2300/–, అదనంగా బోనస్ 500 రూపాయలు సన్నరకం ధాన్యానికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 26 మంది రైతులనుండి 110 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, టార్పాలిన్, ప్యాడి క్లినర్, గన్ని బ్యాగులు తూకం యంత్రాలు, ఇతర అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లుకు తరలించడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విస్తృత అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి, జిల్లా పౌరసరఫరా శాఖ మేనేజర్ సుధారాణి, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతివారం గ్రామాలను సందర్శించి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలి.**
**మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి.**
**గంజాయి, మట్కా, గుడుంబా లాంటివి పూర్తిగా అరికట్టాలి.**
**బేల పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**






రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రతివారం గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని సమాచార వ్యవస్థను పటిష్టంగా నిర్మించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక బేల మండల పోలీస్ స్టేషన్ ను సాయంత్రం సమయంలో జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను విలేజ్ పోలీసు ఆఫీసర్ విచారణ జరిపి సరైన రిపోర్టును పోలీస్ స్టేషన్ నందు అందజేయాలని సూచించారు. ప్రతివారం కేటాయించిన గ్రామాలను విలేజ్ పోలీస్ ఆఫీసర్ సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు అదేవిధంగా గ్రామాల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, మట్కా లాంటివి నిర్వహించకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్న కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు తావునివ్వకుండా గట్టిగా పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. మండల పరిధిలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. పోలీసు సిబ్బంది విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని తెలిపారు. స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డులను నవీకరిస్తూ ఉండాలని ఇలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. రిసెప్షన్ నందు ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వచ్చిన ఫిర్యాదులను వెంటనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించిన కృషి చేయాలన్నారు. సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ డి సాయినాథ్, బేల ఎస్ఐ ఎన్ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,





తెలంగాణ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలుకుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ బ్యూరో నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి. అనసూయ సీతక్క, అధికారులకు బైంసా హెలిప్యాడ్ వద్ద పూల మొక్కతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,

అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, తదితరులు.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్‌లో శుక్రవారం ఈఈ డీఈఈలతో వేసవిలో నీటి సరఫరా పనుల పురోగతిని సమీక్షించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ 24 పనులు మంజూరు కాగా 5 పనులు పూర్తయ్యాయని 11 పనులు పురోగతి లో ఉన్నాయని , 8 పనులు ప్రారంభం కాలేదని మిషన్ భగీరథ %వవ% చంద్ర మోహన్ తెలిపారు. వేసవి లో గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలో సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా RWS అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్నచోట స్థానిక వాటర్ సోర్సెస్లను వాటర్ ట్యాంకర్లను వినియోగించు కోవాలన్నారు. మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పైప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, నీరువృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జీపీ ల వారీగా ఎక్కడెక్కడ విద్యుత్ అసౌకర్యం, భగీరథ నీటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకొని సమస్య ఉన్న చోట నీటి సరఫరా ట్యాంకర్ల తో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పైప్ లైన్ డ్యామేజ్ అయితే వెంటనే మరమత్తులు చేపట్టాలని, సీసీ రోడ్లు వలన పైప్ లైన్లు డ్యామేజ్ అయినా వాటికి సంబంధించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంట్రా, గ్రిడ్, పంచాయితి,rws అధికారులను వారి వారి ప్రోగ్రెస్ ను కలెక్టర్ కు తెలిపారు. గ్రామాల్లో నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు లీకేజ్ లు ఏమైనా ఉంటె యుద్ధ ప్రాతిపదికన పూర్తీ చేసి నిరంతరం నీటి సరఫరా జరగాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ee చంద్రమోహన్ RWS డిఈ , AE తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల రూపాయల మున్సిపాలిటీ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కొట్టేయాలనే ప్రయత్నం చేసిన వ్యక్తి అరెస్టు.

### మున్సిపల్/ప్రభుత్వ భూములను ఆక్రమించే కబ్జాదారులు - ఖబర్దార్.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : మున్సిపాలిటీ భూమికి అక్రమ దస్తావీదులు సృష్టించి, నివాసముంటున్నట్టుగా ధ్రువీకరించి, నకిలీ పత్రాలు సృష్టించిన నిందితుడు. అక్రమ పద్ధతిలో హౌస్ నెంబర్ కేటాయించి రిజిస్ట్రేషన్ కు సహకరించిన మున్సిపల్ సిబ్బందిపై విచారణ. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇద్దరిపై కేసు నమోదు, ఒకరి అరెస్టు, విచారణ. వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

నిందితుల వివరాలు

A1) సయ్యద్ షాబుద్దీన్ s/o మఖాన్ జి, భుక్తాపూర్.(పరారీ)

A2 ) మహమ్మద్ అక్రమ్ s/o ఇస్మాయిల్ R/o భుక్తాపూర్.(అరెస్ట్)

వివరాలలో

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపే దిశగా అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే దిశగా కృషి చేస్తున్న సందర్భంలో ఆదిలాబాద్ పట్టణంలోని నిందితుడు A2 అక్రమ్ భుక్తాపూర్ నందు గల మున్సిపాలిటీ ఖాళీ స్థలాన్ని ఆక్రమించాలని దురుద్దేశంతో తన బంధువైన సయ్యద్ షాబుద్దీన్ పై అక్రమ దస్తావేజులు సృష్టించి మున్సిపాలిటీ ద్వారా 35 సంవత్సరములుగా నివసిస్తున్నాను అంటూ అక్రమ పద్ధతిలో హౌస్ నంబర్ ను తీసుకొని రిజిస్ట్రేషన్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ అధికారులు అతనిపై ఫిర్యాదు చేయగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో అతనిపై క్రైమ్ నెంబర్ 96/25తో అండర్ సెక్షన్ 329 (3), 318 (4), 336 (3), 340 (2) బి ఎన్ ఎస్ సెక్షన్లతో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అక్రమ పద్ధతిలో నకిలీ దస్తావీజులు సృష్టించి మున్సిపాలిటీ స్థలాన్ని కాజేయాలని దురుద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ బుక్తాపూర్ నందుగల 469.44 స్క్వేర్ యాడ్స్ మున్సిపాలిటీ స్థలం నకు హౌస్ నెంబర్ 6–6–36/2/1 కేటాయించడం జరిగింది, మున్సిపాలిటీ సిబ్బంది పాత్ర పై పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని ఒకవేళ మున్సిపాలిటీ సిబ్బంది పాత్ర తెలీనట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ప్రభుత్వ మరియు మున్సిపాలిటీ భూములను కబ్జా చేయాలని ఆక్రమించాలని అక్రమ పద్ధతులలో రిజిస్ట్రేషన్ చేయించుకునే వారి పై ఖబర్దార్ అంటూ ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. వీరందరిపై కఠినమైన నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసులను నమోదు చేస్తూ, పిడి ఆక్ట్ నమోదుకు సైతం వెనుకాడబోడమని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జాదారుల చర నుండి ప్రభుత్వ భూములను విడిపించడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందంటూ దానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ ఉన్నత పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి



మోపాల్ :అమృత్ తెలంగాణ: మోపాల్ మండలంలోని సిర్పూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి లో వంద శాతం ఫలితాలు సాధించిన మరియు గత సంవత్సరం లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు సాధించిన సిర్పూర్ ఉన్నత పాఠశాల లోనే తమ పిల్లలను చేర్పించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గ్రామంలో ఇల్లిల్లు తిరగడం తో పాటు ఉపాధిహామీ లో పనులను చేస్తున్న తలిదండ్రుల దగ్గరకు వెళ్ళి మరీ బడిబాట ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుట్టను తవ్వుతూ..అక్రమంగా మొర్రం తరలింపు



రాయికల్ : అమృత్ తెలంగాణ: మండలంలోని సింగర్ రావుపేట శివారులో గల గుట్టను ఏలాంటి అనుమతులు లేకుండా జెసిబితో తవ్వుతూ..ట్రాక్టర్ల ద్వారా ప్రధాన రహదారిపై నుండి మొరంను తరలిస్తున్నా అధికారుల చూపు మాత్రం ఆవైపు పడటం లేదు. కొందరు జేసీబీ వ్యాపారస్తులు గ్రామస్తులను మచ్చిక చేసుకొని గ్రామస్తుల అవసరాల కోసమే గుట్టను తవ్వుతూ..అక్రమంగా అందినకాడికి సహజ సంపదను దోచుకుంటున్నారని స్థానికులు తెలిపారు. నవతెలంగాణకు ఓ గ్రామస్తుడు ఫోన్ చేసి ఇతర గ్రామాలకు కాకుండా,గ్రామస్తుల అవసరాల మేరకు తీర్మానం చేసుకొని మొరం గ్రామస్తుల కోసమే ఒక్కో ట్రిప్పుకు రూ.400 పోసుకుంటున్నామని తెలిపాడు. ఏదైనా ఉంటె జేసీబీ యజమానితో మాట్లాడుకోండని ఉచిత సలహా సైతం ఇవ్వడం కొసమెరుపు. అయితే గత సంవత్సరం గ్రామంలోని స్థానిక చెరువులో కూడా జేసీబీలతో యథేచ్ఛగా తవ్వకాలు చేస్తూ అక్రమంగా మట్టిని తరలించారు. విషయం తెల్సుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేరుకోగా జేసీబీ వ్యాపారస్తులు పలువురు నాయకులను అడ్డం పెట్టుకొని గ్రామ అవసరాలకు వాడుకుంటున్నామని తెలపడంతో అధికారులు సైతం ఏలాంటి చర్యలు తీసుకోలేకపోయారు. ఇప్పుడు అక్రమార్కుల కండ్లు గ్రామ శివారులోని గుట్టపై పడటంతో..అధికారులు స్పందించకపోతే సహజ సంపద కొద్దీ రోజుల్లో మాయం అవుతుందని ప్రకృతి ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. అయితే మండలంలోని గ్రామాల్లో గుట్టలు మాయం అవుతున్నా పలు గ్రామాల్లోని చెరువులను, కుంటలను జేసీబీలతో తోడేస్తున్నా అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టుగా వ్యవహరించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

# సమాజ సేవలో ముందు ఉండాలి..



తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: సమాజ సేవలో ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు,యువత ముందుండాలని రిటైర్డ్ ఆర్ అండ్ బి అదనపు కార్యదర్శి తుమ్మ రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్ గౌడ్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ యూత్ క్లబ్ నూతన పాలకవర్గ అభినందన సభ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఆర్ఐబి అదనపు కార్యదర్శి తుమ్మ రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరల నరసింహం గౌడ్, మాజీ ఎంపీపీ పడిగల మానసలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో దాదాపు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఆదర్శ యూత్ క్లబ్ గ్రామానికి కాకుండా మండలానికి ఎంతో ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నో సమాజ సేవలో పాటు వైద్య శిబిరాలను, రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా, వృద్ధులకు కంటి వైద్య పరీక్షలను కూడా చేయించారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధ్యక్షులు బాల్సాని పరశు రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సుద్దాల కరుణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మోర శ్రీకాంత్, కోశాధికారి కోడం శ్రీధర్, సహాయ కార్యదర్శి అడ్డగట్ల ప్రవీణ్, సాంస్కృతిక కార్యదర్శి జిందం సంతోష్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన పాలకవర్గం ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజబింకర్ రాజన్న,

కాంగ్రెస్ సేవాలాల్ జిల్లా అధ్యక్షులు మోర రాజు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పూర్మాని లింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ అధ్యక్షులు ఇటుకల మహేందర్, ఎడమల బాల్రెడ్డి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మొబైల్ విడండి.. ఆటలు ఆడండి.. ఆత్మస్థైర్యాన్ని పెంచుకోండి..







డిచ్ పల్లి :అమృత్ తెలంగాణ: మొబైల్ విడండి.. ఆటలు ఆడండి.. ఆత్మస్థైర్యాన్ని పెంచుకోండని, యూవత దేశానికి వెన్నెముక్క అని ఈ రోజుల్లో యువత కానా, పిన, ఎంజాయ్ చేయాలనే ఉద్దేశంతో ఉన్నారని యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఎస్ హెచ్ ఓ మోహమ్మద్ షరీఫ్ అన్నారు. మండల కేంద్రంలోని జి పిఎల్ బహుమతుల ప్రదానం కు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ యువత గంజాయి లాంటి మహమ్మారికి అలవాటు పడి కుటుంబానికి దూరం అవుతున్నారని, ఇలాంటి సమయంలో ఘనపూర్ లో ఉన్న కొందరు మంచి ఆలోచన చేసి అందర్నీ ఒక్క దగ్గరికి తీసుకవచ్చి సెలవుల్లో మొబైల్కు, మత్తుకు, అట్రాక్ట్ కాకుండ గత 14 ఏళ్లగా జి పి ఎల్ నిర్వహించడం గొప్ప విషయమాన్నారు. చిన్న పిల్లలకు బైక్ ఇవ్వవద్దని, బైక్ నడిపేవారు హెల్మెట్ పెట్టుకోవాలని, ఏధైనా ప్రమాదం జరిగితే కుటుంబం కోలుకోదని వివరించారు.ఘనపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎ స్వాతి విద్యార్థిని సన్మానం చేశారు. జి పి ఎల్ టర్నమెంట్ లో విజయం సాధించిన వాసరి సాయినాథ్ టీమ్ కీ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో యువసేన యూత్, కర్ని గంగాధర్, కుర్రి రామకృష్ణ,హరీష్, నరేష్, శ్రీకాంత్, గంగమోహన్,పృథ్వి రమణ,కెప్టెన్స్ బి గంగదాస్, బి.కృష్ణ, ఎం ఓం ప్రసాద్,సాయిలు, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# 400 గ్రాముల గంజాయి పట్టివేత



కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం పరిధిలో 400 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ విలాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎక్సైజ్ స్టార్స్ ఫోర్స్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ విలాస్, ఎస్ఐ సింధు ఆధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు నవీపేట్ రైల్వే పోలీస్ స్టేషన్ వద్ద శివాజీ చౌక్ దర్యా పూర్ లో పక్కా సమాచారం మేరకు దాడులు చేయగా శివాజీ చౌక్ వద్ద దర్యాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం, ఖురేషి చోటు మియా అనే ఇద్దరు వ్యక్తుల వద్ద క్యారీ బ్యాగుల్లో ఒక్కొక్కరి వద్ద 200 గ్రాముల చొప్పున మొత్తం 400 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. అక్రమంగా కలిగి ఉండి, విక్రయిస్తున్న కారణంగా అట్టి 400 గ్రాముల గంజాయినీ సీజ్ చేశారు.


# ఫ్లాప్ అవుతున్నా.. ఈ పాప స్టెప్పులకు కోట్లే!



2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. ఒకప్పటి మిస్ యూనివర్స్, బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశీ రౌతేలా చేసిన సినిమాలు తక్కువే అయిన పాపులారిటీ మాత్రం చాలా ఎక్కువగా ఉంది. ఎక్కువగా కమర్షియల్ యాడ్స్, ఫోటోషూట్ లతో ఊర్వశీ దేశ వ్యాప్తంగా విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. అందుకే ఆమె కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే చేస్తోన్న హీరోయిన్ రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో కూడా ఊర్వశీ హాట్ ఫేవరేట్ గా మారిపోయింది. మెగాస్టార్ చిరంజీవి వాల్తేర్ వీరయ్యలో బాస్ పార్టీ సాంగ్ లో ఈ బ్యూటీ డాన్స్ చేసింది. ఆ సాంగ్ కోసం కోటికి పైగానే రెమ్యునరేషన్ ని ఊర్వశీ అందుకుందంట. తరువాత ఏజెంట్, పవన్ కళ్యాణ్ బ్రో, రామ్ పోతినేని స్కంద సినిమాలలో ఈ భామ ఐటెం సాంగ్స్ చేసింది. 2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. కోటి నుంచి రెండు కోట్ల మధ్యనే సినిమాకి ఆమె డిమాండ్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. అయిన కూడా టాలీవుడ్ దర్శక, నిర్మాతలు కచ్చితంగా తమ చిత్రాలలో ఐటెం సాంగ్స్ కి ఊర్వశీ అయితేనే బెటర్ అని అనుకుంటున్నారు. రెమ్యునరేషన్ ఎంతైనా చెల్లించి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ కారణంగా ఈ బ్యూటీకి పెద్ద సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి. హీరోయిన్స్ ఈ మధ్యకాలంలో ఐటెం సాంగ్స్ కి సిద్ధమైపోయారు.

# లక్షల్లో ఎగవేసారని శృంగార నటి లబోదిబో


హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. గాడ్ ఫాదర్ లేని చోట నటిగా ఎదగాలంటే చాలా వేధింపులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో తనకు అలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని ఈ నటి గతంలో వెల్లడించింది. కానీ తప్పదు.. కాలగమనంలో చాలా రాజీపడాల్సి వచ్చిందని అంగీకరించింది. ప్రతిభతో కొన్నేళ్ల పాటు నటనలో కొనసాగి చివరికి శృంగార సినిమాల్లోను నటించాల్సిన వచ్చింది. నిజానికి అందం, ప్రతిభ కంటే ఇండస్ట్రీలో తన స్థాయిని, స్థానాన్ని నిర్ధేశించే ఇంకా ఎన్నో విషయాలు ఉ ంటాయని ఈ నటి లైఫ్ నిరూపించింది. సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం ప్రస్తుతం సోషల్ మీడియాల్లో తన గోడు వెల్లబోసుకుంటున్న ఈ బ్యూటీ పేరు షెర్లిన్ చోప్రా. అందరికీ సుపరిచితమైన నటి. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ తనదైన అందం, నట ప్రతిభతో కట్టి పడేసిన



షెర్లిన్ ఆ తర్వాత కెరీర్ స్ట్రగుల్ నుంచి బయటపడేందుకు చాలా సాహసాలు చేసింది. ముఖ్యంగా హిందీ సినీపరిశ్రమలో రాణించాలనే తన కలను నెరవేర్చుకోలేకపోయింది. ఇటీవల ఈ బ్యూటీ శృంగార చిత్రాలకు పరిమితమైంది. అయితే షెర్లిన్ తనకు జరిగిన ఒకానొక మోసం గురించి బహిరంగంగా వెల్లడించింది. తనతో మూడు శృంగార చిత్రాలు తీసి చెల్లించాల్సిన 48లక్షల పారితోషికాన్ని చిత్రనిర్మాత ఎగవేసాడని షెర్లిన్ ఆరోపించింది. అమ్మాయిలతో డర్టీ పని చేయమని బలవంతం చేసి, చివరికి డబ్బు ఎగవేసారని, నైతికత టాటాల్ని చూసి నేర్చుకోవాలని షెర్లిన్ వ్యాఖ్యానించింది. డబ్బు అడిగినందుకు బెదిరించారని కూడా వాపోయింది. టాటాలు నిజాయితీగా వ్యాపారం చేస్తారు. కానీ ఇక్కడ నిర్మాతలు కళాకారులను బెదిరిస్తారని అంది. పూర్తిగా తన బకాయి వసూలు చేసే వరకూ సదరు నిర్మాతను వదిలిపెట్టేది లేదని కూడా షెర్లిన్ వార్నింగ్ ఇచ్చింది. చెల్లించకుండా ఎగ్గొట్టిన పెండింగ్ పేమెంట్ 48 లక్షలు ఎలా అయినా వసూలు చేస్తానని షెర్లిన్ శపథం చేసింది. తనకు దుర్గామాత ఆశీస్సులు ఉన్నాయని కూడా ఈ సందర్భంగా తెలిపింది.

# జలకాలాటలో ప్రియాంక చోప్రా

ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి హైదరాబాద్ వచ్చింది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా షూటింగ్ కోసం ఆ మధ్య హైదరాబాద్‌కి వచ్చిన ప్రియాంక చోప్రా మరోసారి షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ప్రియాంక చోప్రా సొంతం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. ఆ అందంను కాపాడు కునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉ ంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. సీరియ ల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం తాజాగా హైదరా బాద్‌లో స్విమ్మింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎల్లో బికినీ ధరించిన ప్రియాంక చోప్రా జల కన్య మాదిరిగా కనిపిస్తోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఇండియన్ హీరోయిన్గా నిలిచిన విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియాంక చోప్రాకి 92.5 మిలియన్



ఫాలోవర్స్‌ను కలిగి ఉంది. ఈ స్థాయి ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా అందుకు తగ్గట్టుగా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన డైలీ రొటీన్‌ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది.






అన్వేషిజైన్ హాట్ ఇన్ బ్లాక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com